

పాలకుర్తి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



స్టేషన్‌ఘనపూర్ క్యాంపు కార్యాలయంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కడియం



జనగామలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య



స్టేషన్‌ఘన్‌పూర్ కోర్టులో జెండా అవిష్కరిస్తున్న ఇన్‌చార్జి జడ్జి శశి

దేశానికే రోల్‌మోడల్‌గా తెలంగాణ

- అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాగా పాలన
- జిల్లావ్యాప్తంగా 9,700 కొత్త రేషన్ కార్డుల పంపిణీ
- ఆరోగ్య శ్రీ కింద 23,345 మంది పేదలకు చికిత్స
- రూ.12.90 కోట్లతో ప్రభుత్వ బడుల్లో వసతులు
- 'ఇందిరమ్మ ఇళ్ల'లో దూసుకుపోతున్న జిల్లా
- ప్రభుత్వవిప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య
- జనగామలో ఘనంగా 79వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

రాబోయే రోజుల్లో రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలవబోతోందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. జిల్లాకేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రజాపాలన, జిల్లా అభివృద్ధిపై ప్రసంగించారు. సీఎం రేవంత్‌రెడ్డి పాలనలో తెలంగాణ అభివృద్ధి దిశగా దూసుకుపోతోందని, అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లలాగా భావించి పాలన సాగిస్తున్నారన్నారు. తెలంగాణను ప్రపంచ, జాతీయ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు తెలంగాణ రైజింగ్-2047 విజన్‌తో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. ఆర్థిక, సామాజిక, పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యాలతో రైజింగ్-47 డాక్యుమెంటును ప్రభుత్వం రూపొందించిందన్నారు.





పతాకావిష్కరణ అనంతరం ప్రసంగిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

జనగామ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : రేషన్ కార్డులు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలుస్తాయని ప్రభుత్వ విప్ అయిలయ్య అన్నారు. కొత్త రేషన్ కార్డుల జారీతో రేషన్ దుకాణాల్లో సందడి కనిపి స్తోందన్నారు. జిల్లావ్యాప్తంగా 9,700 కొత్తరేషన్ కార్డులను పంపిణీ చేశామన్నారు గృహజ్యోతి పథ కం కింద జిల్లాలో 14.59లక్షల జీరో బిల్లులు జారీ చేశామని, దీంతో 92,774 కుటుంబాలకు ఇప్పటి వర కు రూ. 42.04 కోట్ల మేర లబ్ధి చేకూరిందన్నారు. ఆరోగ్య శ్రీ పరిమితిని రూ.10లక్షలకు పెంచడమేకాక, జిల్లాలో 23,345 మంది పేదలకు చికిత్స అందిందన్నారు.

'ఇందిరమ్మ'లో రాష్ట్రంలో రెండో స్థానం

ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలులో జిల్లా రాష్ట్ర స్థాయిలో రెండో స్థానంలో నిలవడం సంతోషంగా ఉందని అయిలయ్య అన్నారు. జిల్లాలోని 12 మండలాల్లో రెండు విడతల్లో 5998 ఇళ్లు మంజూరు కాగా ఇప్పటి వరకు 4750 ఇళ్ల పనులు ప్రారంభమయ్యాయని, దీనికి గానూ ఇప్పటి వరకు లబ్ధిదారులకు రూ. 28.78 కోట్లు ఖాతాల్లో జమ అయ్యాయన్నారు.

భూభారతితో సమస్యలు పరిష్కారం

భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని, దీన్ని బలోపేతం చేసేందుకు గ్రామ పాలన అధికారులు, లైసెన్స్ సర్వేయర్ల నియామకాలను చేపట్టామన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి రూ.12.90 కోట్లతో వసతులు కల్పించామన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజక వర్గాలల్లో రూ.400కోట్లతో యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణ పనులను త్వరలో ప్రారంభించబోతున్నామన్నారు.

మహిళా శక్తితో ఆర్థిక ప్రగతి

మహిళా శక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని పేద మహిళలందరినీ ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రుణాలు, వనిత టీ స్టాల్స్, మహిళా శక్తి క్యాంటీన్ల ద్వారా ఆర్థిక భరోసా లభిస్తుందన్నారు. మహాలక్ష్మీ పథకం కింద జనగామ జిల్లాలో ఇప్పటి వరకు 2.39 కోట్ల మహిళలు ప్రయాణాలు సాగిం చగా రూ. 110.75 కోట్ల లబ్ధి జరిగిందన్నారు. జిల్లాలో 1,29,474 మంది మహిళలతో 11,260 సంఘాలను ఏర్పాటు చేసి రాష్ట్రంలో జనగామ ముందంజలో ఉందన్నారు. 2025-26లో రూ.122 కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు, రూ.11.2కోట్ల స్త్రీనిధి రుణాలను అందించామన్నారు. జిల్లాలో 9,216 స్వయం సహాయక సంఘాలకు రూ. 25.79 కోట్ల వడ్డీని మహిళలకు తిరిగి చెల్లించామని అయిలయ్య వెల్లడించారు.



జనగామలో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు



సందడిగా వేడుకలు..

జనగామ రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ధర్మకంచ మినీ స్టేడియంలో శుక్రవారం ఉదయం 9.30 నుంచి 12గంటలకు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కలెక్టర్ రిజ్వాన్ బాషా, డీసీపీ రాజమహేంద్రనాయక్‌తో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లా అభివృద్ధి, రాష్ట్రంలో ప్రజాపాలనపై 40 నిమిషాలు ప్రసంగించారు. వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారుల నృత్యాలను, ఆత్మరక్షణ విద్య విన్యాసాలను ఆసక్తిగా అలరించాయి. అనంతరం ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను అతిథులు తిలకించారు. 377ఎస్‌హెచ్‌జీలకు రూ.40.30కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు, శ్రీనిధి రుణాల కింద 43 సంఘాలకు రూ.5.73 కోట్ల రుణాలకు సంబంధించిన చెక్కును అందించారు. ఉత్తమ ఉద్యోగులకు కలెక్టర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్, ఏఎస్పీ పండరి చేతన్ నితిన్ ప్రశంసాపత్రాలు అందించారు. వేడుకల్లో ఏఎస్పీ చేతన్ నితిన్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డీవో గోపీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఈసీ ఎదురుదాడి సరికాదు

'ఓటు చోరి' ఉద్యమానికి ప్రజలు సహకరించాలి

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా ప్రతిపక్షాలు లేవనెత్తే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా ఎదురుదాడి చేయడం సరికాదని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి మండిపడ్డారు. శుక్రవారం స్టేషన్‌ఘన్‌పూర్ మునిసిపాలిటీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మునిసిపల్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఎన్నికల కమిషన్ ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కర్నాటక ఓ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ఒకే అసెంబ్లీ సెగ్మెంట్‌లో లక్ష ఓట్లు పెరగడం ఏంటని ప్రశ్నించారు. అలాగే, బీహార్ రాష్ట్రంలో ఓటర్ల సవరణ పేరుతో 65లక్షల ఓటర్లను తొలగించారని, వారి పేర్లను గ్రామాల వారీగా ప్రచురించాలని వారి పేర్లను వివరాలను గ్రామాల వారీగా ప్రచురించాలని తీర్పు ఇవ్వడం చారిత్రాత్మకమన్నారు. ఎన్నికల కమిషన్ ఓటర్ల జాబితా సవరణ పేరుతో జరుగుతున్న అవకతవకలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపడుతున్న ఓటు చోరీ ఉద్యమానికి ప్రజలు సహకరించాలని కడయం కోరారు. రాజ్యాంగానికి తూట్లుపొడిచే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ జూలకుంట్ల లావణ్య-శిరీష్ రెడ్డి, చిలుపూర్ ఆలయ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, మునిసిపల్ కమిషనర్ రాధాకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు శిరీష్ రెడ్డి, నాయకులు సీహెచ్ నరేందర్ రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, అంబటి కిషన్‌రాజ్, బెలిదె వెంకన్న, మంతెన ఇంద్రసేనారెడ్డి, రాపోలు శివచరణ్ రెడ్డి, కొలిపాక సతీష్, గట్టు ఎల్లయ్యగౌడ్, తెల్లాకుల రామకృష్ణ, తీగల కరుణాకర్, గన్ను నర్సింహులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కడియం

అభివృద్ధే నా ఎజెండా

నా జెండా, నా ఎజెండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడమేనని ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని క్యాంపు కార్యాలయంలో నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం స్టేషన్‌ఘన్‌పూర్ మునిసిపాలిటీ కార్యాలయం ఆవరణలో జరిగిన వేడుకల్లో పాల్గొన్నారు. కమిషనర్ రాధకృష్ణతో కలిసి మొక్కలు నాటారు, ప్రజలకు చెత్త బుట్టల పంపిణీ కార్యక్రమాన్ని కడియం ప్రారంబించారు. తర్వాత మునిసిపల్ కార్మికులకు దుస్తులు అందించి మాట్లాడారు. ఘన్‌పూర్‌ను మునిసిపాలిటీగా చేసుకోవడమే కాకుండా అభివృద్ధికి కృషి చేస్తున్నానని తెలిపారు. రూ.55 కోట్ల నిధులకు ప్రతిపాధనలు పంపించడం జరిగిందన్నారు. త్వరలోనే నిధులు రానున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్‌పర్సన్ జూలకుంట్ల లావణ్య రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు శిరీష్ రెడ్డి, నాయకులు నరేందర్ రెడ్డి, నాగరబోయిన శ్రీరాములు, రాపోలు మధుసూధన్ రెడ్డి, రాపోలు శివచరణ్ రెడ్డి, విజయ్, సతీష్, కిషన్‌రాజ్, బూర్ల శంకర్, నీల గట్టయ్య, గన్ను నర్సింహులు పాల్గొన్నారు.

తండ్రి మందలించాడని కొడుకు ఆత్మహత్య



సాయివర్ధన్ (ఫైల్)

బచ్చన్నపేట, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): తండ్రి మందలించాడని మనస్తాపం చెందిన కొడుకు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన లింగంపల్లిలో గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం. గ్రామానికి చెందిన మేడబోయిన లక్ష్మీనర్సమ్మ మల్లయ్య దంపతులకు ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. చిన్న కుమారుడు మేడబోయిన సాయివర్ధన్(20) హైదరాబాద్‌లో హోటల్ మేనేజ్‌మెంట్ చేస్తూ, గ్రామంలో ఉపాధి కోసం పనులు చేస్తుంటాడు. గురువారం సాయివర్ధన్ సరిగా చదవడం లేదంటూ తండ్రి మందలించాడు, దీంతో మనస్తాపం చెంది, మధ్యాహ్నం మూడు ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. కాగా, శుక్రవారం ఉదయం వ్యవసాయ బావి వద్ద చెట్టుకు ఉరి వేసుకున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు శవ పంచనామా నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జనగామకు తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అబ్దుల్ హమీద్ తెలిపారు.

ఎన్నెన్నో.. అందాలు



మల్లన్నగండి రిజర్వాయర్

- కనువిందు చేస్తున్న మల్లన్నగండి రిజర్వాయర్
- పిక్నిక్, టూరిజం స్పాట్‌కు అనుకూలం
- కరువైన వసతులు
- పర్యాటకంగా అభివృద్ధి చేయాలని సందర్శకుల విజ్ఞప్తి



రిజర్వాయర్ కింద పచ్చటి పంట పొలాలు



నర్మెట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఇటూ..అటూ రెండు పెద్ద గుట్టలు.. మధ్యలో జలసవ్వడి.. దిగువన ఎటుచూసినా పచ్చదనం వెదలజల్లే పంటలు.. కనువిందు చేసే ప్రకృతి సోయగంతో అలరారుతోంది మండలంలోని మల్లన్నగండి రిజర్వాయర్. నర్మెట, తరిగొప్పుల, చిల్పూరు, స్టేషన్‌ఘన్‌పూర్ మండలాల సరిహద్దుల్లో దేవాదుల ఎత్తిపోతల పథకం రెండో దశలో భాగంగా నిర్మించిన మల్లన్నగండి రిజర్వాయర్ చూడముచ్చటగా దర్శనమిస్తోంది. జిల్లా కేంద్రానికి సుమారు 30, నర్మెట మండలకేంద్రానికి 10కిలోమీటర్ల దూరంతలో ఉన్న రిజర్వాయర్ పరిసరాలు పర్యాటకులను ఆకర్శిస్తున్నాయి. గోదావరి జలాల రాకతోపాటు ఇటీవల కురుస్తున్న వర్షాలతో జలాశయం నిండుకుండలా మారి, పర్యాటకులను అలరిస్తోంది. రిజర్వాయర్ కింద సాగు చేసిన పంట పొలాలు, వాటి పక్కనే సమ్మక్క, సారలమ్మ దేవత మూర్తుల గద్దెలు ప్రత్యేక ఆకర్శణగా నిలుస్తున్నాయి. సందర్శకుల తాకిడి రోజురోజుకూ పెరుగుతున్నా వసతులు లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

పిక్నిక్, రిసార్ట్స్ ఏర్పాటుకు అనుకూలం

రిజర్వాయర్ టూరిజం స్పాట్ కోసం అప్పటి కలెక్టర్ శ్రీదేవసేన 2016వలో మల్లన్నగండిని సందర్శించారు. రిజర్వాయర్ పరిసరాలు రిసార్ట్స్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నాయని, పర్యాటక ప్రాంతంగా ఏర్పాటు అవుతుందని ఆశించారు. దీంతో అభివృద్ధి పనులు జరుగుతాయని జిల్లావాసుల ఆశించినా ఆ దిశగా అడుగులు పడలేదు. రిజర్వాయర్‌కు ఎడమవైపున ఉన్న ఖైసంచెరువు గుట్టపై బృహత్ శిలాయుగం నాటి ప్రాచీన మానవులు తమ ఆయుధాలను బండరాలపై పెట్టుకున్న ఆనవాళ్లు, ప్రాచీన ఆది మానవుల (డాల్‌మాన్) సమాధులు ఉన్నాయని ఆ మధ్య కాలంలో చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి గుర్తించారు. నిలువ నీడ లేదు రిసార్ట్స్ ఏర్పాటు చేస్తే పర్యాటకుల సంఖ్య భారీగా పెరిగే అవకాశముంది. వారంతపు సెలవుల్లో పర్యాటకులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. వసతుల లేమితో కొద్ది సేపు చెట్ల నీడను ఆశ్రయించి తొందరగానే తిరిగివెళ్తున్నారు.

ప్రయాణ తిప్పలు..

సందర్శకులు పెరుగుతున్నా ప్రయాణం వారికి నరకంలా మారింది. నర్మెట (మిగతా 8వ పేజీలో)

ఆర్టీసీ బస్సు, లారీ **ఢీ**

- 22 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు
- ఆర్టీసీ డ్రైవర్, లారీ క్లీనర్ పరిస్థితి విషమం

8

బొగత అదరహో..



వాజేడు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): తెలంగాణ నయాగరా బొగత అందాలు అదరహో అంటున్నాయి. గత రెండు రోజులుగా ఓ మోస్తరుగా కురుస్తున్న వర్షాలకు జలపాతానికి వరద నీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తుంది. పాలను రగవలె కిందకు దుంకుతున్న జలధారలు పర్యాటకులను ఆకట్టుకుంటున్నాయి. వరుస సెలవులు రావడంతో పర్యాటకులు భారీగా తరలివచ్చి జలపాతం అందాలను చూసి మురిసిపోతున్నారు. జోరు వానలో తడుస్తూ తన్మ యత్వం పొందుతున్నారు. జలపాతం అందాలను కెమరాలు, సెల్‌ఫోన్‌లలో బంధిస్తూ మురిసిపోతున్నారు.

రైలు ఢీకొని మధ్యప్రదేశ్ కూలీ మృతి



కన్నియా (ఫైల్)

కేసముద్రం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం మండలం ఇంటికన్నె రైల్వేస్టేషన్‌లో గురువారం అర్ధరాత్రి దాటిన తర్వాత ఒకటిన్నర ప్రాంతంలో మధ్యప్రదేశ్‌కు రాష్ట్రం అనుప్పూర్ జిల్లా బోడ గ్రామానికి చెందిన కన్నియాయాదవ్(30) రైల్వేట్రాక్‌ను దాటుతుండగా రైలు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు వరంగల్ జీఆర్‌పీ హెడ్ కానిస్టేబుల్ పి.రాజు శుక్రవారం తెలిపారు. మధ్యప్రదేశ్‌కు చెందిన కూలీలు ఇంటికన్నె రైల్వేస్టేషన్ ప్లాట్‌ఫాంపై తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకుని కేసముద్రం, మహబూబాబాద్ ప్రాంతంలో నూతన రైల్వేట్రాక్ నిర్మాణ పనులు చేస్తున్నారు. రైల్వే స్టేషన్‌లోని కిలోమీటరు 415/32-416/6 మధ్య రాత్రి ట్రాక్ దాటుతుండగా ముంబై-విశాఖపట్నం లోకమాన్యతిలక్(ఎల్‌టీటీ) ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడంతో మృతి చెందినట్లు చెప్పారు. మృతునికి భార్య మంగ్లీ, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు

ఉప్పరగూడెంలో యువకుడి ఆత్మహత్య



బన్ని (ఫైల్)

పెద్దవంగర, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉప్పరగూడెంలో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం... ఉప్పరగూడెం గ్రామానికి చెందిన గద్దల కొమురయ్య, బుచ్చమ్మ దంపతులకు ముగ్గురు కుమార్తెలు. వారిలో రెండవ కుమార్తె శారద, శ్రీనివాస్ దంపతులకు కుమారుడు గద్దల బన్ని(17) జన్మించిన కొద్ది రోజులకు అనారోగ్యంతో తల్లిదండ్రులు మరణించారు. దీంతో బాలుడు తాత వద్ద ఉంటూ పదో తరగతి పూర్తి చేశాడు. పై చదువుల కోసం గద్దల కొమురయ్య మొదటి కుమార్తె షైబా స్వగ్రామం నెల్లికుదురులోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఉప్పరగూడెంలో బోనాలు, రాఖీ పండుగ సందర్భంగా తాత దగ్గరకు వచ్చిన బన్ని శుక్రవారం ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరివేసుకుని చనిపోయాడు. తాత కొమురయ్య ఇంటికి వెళ్లి చూసేసరికి బన్ని మృతి చెంది విగతజీవిగా ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనపై స్థానిక ఎస్సై క్రాంతికిరణ్‌ను వివరణ కోరగా ఘటన స్థలంను పరిశీలించామని, ఫిర్యాదు అందిన వెంటనే కేసు నమోదు చేసి పూర్తి స్థాయిలో విచారణ చేపడుతున్నట్లు ఎస్సై తెలిపారు. మృతదేహంను శవ పంచనామా నిమిత్తం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

భూతగాదాల్లో అన్నపై తమ్ముడి దాడి

అన్న ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు

తాడ్వాయి, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): భూతగాదాలతో అన్నపై తమ్ముడు దాడి చేసిన సంఘటన తాడ్వాయి మండలం మేడారంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులకు తెలిపిన వివరాల ప్రకారం రెడ్డిగూడెం గ్రామానికి చెందిన మెండు సంపత్‌రెడ్డి తన సోదరులతో ఆస్థి తగాదాలు గత రెండేళ్లుగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో సంపత్‌రెడ్డి మధ్యాన్నం ఒంటి గంటసమయంలో తన పొలం వద్దకు వెళ్ళగా అక్కడే ఉన్న తన తమ్ముడు తిరుపతిరెడ్డి ఇక్కడికి ఎందుకు వచ్చావురా.. తిడుతూ కర్రతో విచక్షణ రహితంగా చితక బాదాడు.

సంపత్ రెడ్డి గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకొని గాయాల పాలు అయిన సంపత్ రెడ్డిని మండలంలోని ప్రాథమిక ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసి మెరుగైన చికిత్స కోసం ఏటూరునాగారం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సంపత్‌రెడ్డికి తలకు తీవ్ర గాయమైనట్లు వైద్యులు తెలిపినట్లు సమాచారం. పోలీసులు విచారణ చేసి తిరుపతిరెడ్డిపై కేసు నమోదు చేశామన్నారు.

జెండా పండుగకు దూరంగా..

- ఓ ప్రైవేటు పాఠశాల..
- ఏవో కార్యాలయాలు, రైతు వేదికలు వెలవెల
- ఉత్తముల్లో సైతం వ్యవసాయశాఖకు దక్కని చోటు





నిర్లక్ష్యంగా వదిలివేసిన పాఠశాల ప్రాంగణంలోని జెండా గద్దె, బోసిపోయి ఉన్న రేగొండలోని రైతు వేదిక

కృష్ణకాలనీ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): అన్ని శాఖలు, అన్ని వర్గాల ప్రజానీకం 79వ స్వాంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత అట్టహాసంగా శుక్రవారం జరుపుకున్నారు. అయితే, జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో మాత్రం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల జాడ కనిపించ లేదు. ఈ విషయమై జిల్లా విద్యాశాఖ అధికారి రాజేందర్‌ను వివరణ కోరగా.. పాఠశాలలో వేడుకలు జరపలేదని తన దృష్టికి సైతం వచ్చిందన్నారు. ఎంఈవోను పాఠశాలకు పంపించి వివరాలు తెలుసుకోగా తమకున్న మరో బ్రాంచ్‌లో వేడుకలను అన్ని ఒకే చోట నిర్వహించామని చెప్పారని డీఈవో వివరించారు.

భూపాలపల్లి డివిజన్ పరిధిలో గల ఏవోలు వారివారి కార్యాలయాల్లో జెండాలెత్తలేదు. భూపాలపల్లి, రేగొండ, చిట్యాల, మొగుళ్లపల్లి, టేకుమట్ల, గణపురం, కొత్తపల్లిగోరి మండలాల్లో ఏవో కార్యాలయాలు ఉండగా జెండా ఆవిష్కరణలు లేక ఇవి బోసిపోయి కానవచ్చాయి. మరోవైపు రైతు వేదికల్లో సైతం రైతులను భాగస్వామ్యం చేసి జెండాలెత్తాల్సి ఉండగా ఈ డివిజన్ పరిధిలో ఎక్కడా కూడా జెండా లెత్తిన పరిస్థితి కానరాలేదు. దీంతో ఆయా అధికారుల తీరుపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఉత్తముల్లో ఉత్తచేయి..?

విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన 43 శాఖల నుంచి 124 మందిని ఉత్తమ ఉద్యోగులను ఎంపిక చేశారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో జరిగిన వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ట్రైకార్ చైర్మన్ బెల్లయ్య యాదవ్ చేతుల మీదుగా వీరంతా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. అయితే, వ్యవసాయశాఖలోని ఏ ఒక్క అధికారి, సిబ్బంది కూడా ఉత్తమ ఉద్యోగి ఎంపిక లిస్టులో ఎక్కలేదు. ఈ శాఖకు చెందిన 10 మంది ఉద్యోగుల పేర్లను ఉన్నతాధికారులకు నివేధించినప్పటికి ఈ శాఖలో నుంచి ఒక్కరూ కూడా ఎంపిక కాకపోవడం విస్మయాన్ని కలిగిస్తోంది. ఇట్టి విషయాలపై జిల్లా ఇన్‌చార్జి వ్యవసాయశాఖ అధికారి జాడి బాపురావును వివరణ కోరగా ఆయా మండలాల్లో ఉన్న స్పెషలాఫీసర్లు జెండాలు ఎత్తడం మూలంగా ఏఓలు జెండాలు ఎత్తకపోవచ్చునన్నారు. అలాగే, సమయం సైతం సర్దుబాటు కాకపోవచ్చునని బదులిచ్చారు. కాగా, అంబేద్కర్ స్టేడియంలో జరిగిన వేడుకల్లో వ్యవసాయశాఖ అధ్వర్యంలో ప్రత్యేక స్టాల్‌ని మాత్రం ఏర్పాటు చేశారు.



బోసిపోయి కనిపిస్తున్న మొగుళ్లపల్లి రైతు వేదిక

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అపశృతి





విద్యుదాఘాతానికి గురైన విద్యార్థిని సిరి, తహసీల్దార్ కార్యాలయంలో కిందికి వచ్చిన జెండాను సరిచేస్తున్న తహసీల్దార్ ఇమామ్

చిట్యాల, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అపశృతులు చోటుచేసుకున్నాయి. స్థానిక గురుకుల బాలికల పాఠశాలలో శుక్రవారం ఉదయం జెండాలు కడుతుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగలడంతో విద్యార్థినికి తీవ్ర గాయాలయ్యాయి. కొత్తపల్లిగోరి మండలం వెంకటేశ్వర్లపల్లికి చెందిన దైనంపల్లి సిరి గురుకుల పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. చేతిలో ఇనుప పైపు పట్టుకుని కాగితపు జెండాలను సరిచేస్తున్న క్రమంలో విద్యుత్ తీగలకు పైపు తగలడంతో విద్యుత్ షాక్‌కు గురై కింద పడిపోయింది. గమనించిన ఉపాధ్యాయులు స్థానిక సామాజిక ఆస్పత్రిలో చేర్పించారు. విద్యార్థిని ఎడమ చేయి, కాలుకు

విద్యుత్‌షాక్‌తో విద్యార్థినికి తీవ్ర గాయాలు

తీవ్ర గాయాలయ్యాయి. విద్యార్థిని సిరి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని వైద్యులు తెలిపారు. కాగా సిరి తండ్రి వెంకటేశ్వర్లు ఆస్పత్రికి చేరుకుని మెరుగైన వైద్య సేవల కోసం హనుమకొండలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి రఘుపతి, తహసీల్దార్ ఇమామ్ బాబా, ఆస్పత్రికి చేరుకుని విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినిలతో జెండా పనులు చేయించిన ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలని ఏబీవీపీ, దళిత శక్తి ప్రోగ్రాం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురుకుల పాఠశాల ఎదుట ఏబీవీపీ నాయకులు ధర్నా చేశారు. పోలీసులు చేరుకుని నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారు. అలాగే తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇమామ్ బాబా జెండా ఎగరవేస్తున్న క్రమంలో జెండా తాడు తెగిపోవడంతో జెండా కిందకు వచ్చింది. అప్రమత్తమైన అధికారులు జెండాను సరిచేసి ఎగురవేశారు.



హెడ్‌కానిస్టేబుల్ వెంకన్నకు ఉత్తమ సేవా అవార్డు అందజేస్తున్న ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్

పోలీస్‌శాఖలో ఉత్తమ సేవలకు పతకాలు

- జిల్లా ఎస్పీ సుధీర్‌రామ్‌నాథ్ కేకన్

మహబూబాబాద్ క్రైం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : పోలీస్‌శాఖలో ఉత్తమ సేవలందించిన పలువురు పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పీ సుదీర్‌రామ్‌నాథ్ కేకన్ సేవా పతకాలను అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని ఆయా పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో నూతన సంవత్సరం, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలను పురస్కరించుకుని ఉత్తమ సేవలందించిన 26 మంది పోలీస్ అధికారులకు సేవా పతకాలను అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ సుదీర్‌రామ్‌నాథ్ కేకన్ మాట్లాడుతూ.. జిల్లాలో పలువురు ఎస్సైలు, హెడ్‌కానిస్టేబుళ్ల పనితీరు అభినందనీయమన్నారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపితేనే శాఖపరమైన గుర్తింపుతో పాటు సమాజంలో గౌరవ మర్యాదలు పెంపొందుతాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న శాస్త్రసాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి నేర రహిత సమాజ స్థాపన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీలు తిరుపతిరావు, శ్రీనివాస్, ఇన్‌స్పెక్టర్‌లు చంద్రమౌళి, సత్యనారాయణ, హత్తీరాం, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు అవమానం

కొత్తగూడ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : కొత్తగూడ తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండాకు అవమానం జరిగింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజు జాతీయ జెండాను ముడివేసి పైకి లాగి ముడివిడదీసి జెండావిష్కరణ చేసి గౌరవించడం సంప్రదాయం. కానీ, కొత్తగూడ తహసీల్దార్ కార్యాలయంలో కిందే విచ్చుకున్న జాతీయ జెండాను తహసీల్దార్ రాజు పైకి లాగారు. తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ జెండా ఆవిష్కరణకు పోలీసులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. తహసీల్దార్ రాజు జాతీయ జెండావిష్కరణ చేసే క్రమంలో పైకి లాగారు. ఎంత లాగుతున్నా జెండావిష్కరణ కాలేదు. దీంతో కిందకు దించి జెండాను సరిచేస్తున్న క్రమంలోనే ముడి విడిపోయి జాతీయ జెండా తెరుచుకుంది. జాతీయ జెండాను మళ్లీ ముడివేసి పైకిలాగి ఆవిష్కరించాలి. కానీ, కిందే విచ్చుకున్న జెండాను తహసీల్దార్ రాజు పైకి లాగారు. దీంతో అక్కడ ఉన్నవారు ఆశ్చర్యానికి గురయ్యారు.

కొత్తగూడలో కిందే ఆవిష్కరణ అవుతున్న జాతీయ జెండా →



గుండె సంబంధిత వ్యాధితో విద్యార్థి మృతి

వెంకటాపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కమ్మరిగూడెం గ్రామానికి చెందిన విద్యార్థి తోకల నితీష్‌కుమా ర్(6)గుండె సంబంధిత వ్యాధితో మృతిచెందిన సంఘటన శుక్రవారం జరిగింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం. గ్రామంలోని తోకల గంగయ్య-లక్ష్మి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుమారుడు నితీష్‌కుమార్ స్థానికంగా రెండో తరగతి చదువుతున్నాడు. పుట్టుకతోనే నితీష్‌కుమార్ గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. కాగా, శుక్రవారం ఉదయం స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు తయారవుతున్న క్రమంలో నితీష్‌కుమార్ ఒక్కసారిగా నొప్పి వచ్చి ఇంట్లోనే పడిపోయాడు. గమనించిన తల్లిదండ్రులు వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తుండగా మృతిచెందాడు. ఒక్కగానొక్క కొడుకు అర్ధంతరంగా మృతిచెందడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి



భిక్షపతి (ఫైల్)

కేసముద్రం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : కేసముద్రం మండ లం ఇంటికన్నె గ్రామ పంచాయతీలో వాటర్‌మెన్‌గా పనిచేస్తున్న చీపురి భిక్షపతి(33) కడుపునొప్పి భరించలేక ఈనెల 9న గడ్డిమందు తాగగా చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు ఎస్ఐ మురళీధర్‌రాజ్ శుక్రవారం తెలిపారు. గ్రామంలో మందుతాగగా మహబూబాబాద్ జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. మృతుడు అవివాహితుడు కాగా ఆయన అక్క బెజ్జం రేణుక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లారీ ఢీకొని గొర్రెలు మృతి



లారీ ఢీకొనడంతో మృతి చెందిన గొర్రెలు

కురవి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): మండలకేంద్రం శివారు జాతీయ రహదారిపై లారీ గొర్రెల మందను ఢీకొట్టడంతో శుక్రవారం రాత్రి పది గొర్రెలు మృతి చెందాయి. ప్రత్యక్ష సాక్షులు కథనం ప్రకారం. మహబూబాబాద్ నుంచి మొక్కజొన్నలోడుతో కాకినాడ వెళ్తున్న లారీ మండల కేంద్రం శివారులో గొర్రెల మందను ఢీకొట్టింది. ఈ ఘటనలో గడ్డం రాములకు చెందిన పది గొర్రెలు మృతి చెందాయి. ఆరు గొర్రెలకు తీవ్ర గాయాలయ్యాయి, కురవి పోలీసులు లారీ పోలీస్‌స్టేషన్‌కు తరలించి, కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

ఎందరో త్యాగాల ఫలమే నేటి స్వాతంత్ర్యం

సింగరేణి జీఎం రాజేశ్వర్‌రెడ్డి

కృష్ణకాలనీ, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎందరో త్యాగాల ఫలమే నేటి స్వాతంత్ర్య ఏర్పాటని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జీఎం కార్యాలయంలో, సింగరేణి మినీ ఫంక్షన్‌హాలులో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉంటూ సింగరేణి బలోపేతానికి తోడ్పాటును అందించాలని సూచించారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులను కుటుంబ సమేతంగా సన్మానించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధికార ప్రతినిధి మారుతీతో పాటు సింగరేణి ఏరియాలోని అన్ని విభాగాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

మహనీయుల త్యాగాలు మరువలేనివి- ఎస్పీ

దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్‌ఖరే అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీసు కార్యాలయంలో స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మహాత్ముల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనప ఎస్పీ ఏ. నరేష్‌కుమార్, డీఎస్పీలు సంపత్‌రావు, నారాయణనాయక్‌లు తదితరులు పాల్గొన్నారు.



జీఎం కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న రాజేశ్వర్‌రెడ్డి

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న బీజేపీ ప్రభుత్వం

క్యాండిల్ ర్యాలీలో మంత్రి సీతక్క


ములుగు, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఓటరు జాబీతా అడిగితే తమ నాయకుడు రాహుల్‌గాంధీపై పోలీసు కేసు పెట్టడం ప్రజా స్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి సీతక్క అన్నారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ఓటు చోరీకి వ్యతిరేకంగా క్యాండిల్ ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీతక్క హాజరై మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ బతికున్న వారిని చనిపోయినట్లు చూపిస్తూ బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపించారు. ఉన్న ఓటర్లన లేనట్లుగా చూపించడం తీవ్రమైన అవకతవకలకు తావిస్తోందని, ఈ విషయమై సమగ్ర దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషన్, కేంద్ర ప్రభుత్వం వైఖరిపై ప్రజలకు అవగాహన కల్పించేందుకే దేశ వ్యాప్తంగా ఈ ర్యాలీలు జరుగుతున్నాయన్నారు. ఓటు హక్కును కాపాడడం అంటే ప్రజా స్వామ్యాన్ని రక్షించడమేనన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు అశోక్, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ కళ్యాణి, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



కొవ్వత్తి ర్యాలీలో పాల్గొని మాట్లాడుతున్న మంత్రి సీతక్క

ఫొటోగ్రఫీలో వెంకటాపూర్ వాసి ప్రతిభ

గోల్డ్‌మెడల్ క్యాష్ అవార్డుకు శ్రావణ్ ఎంపిక



శ్రావణ్ తీసిన పల్లెటూరి జీవన చిత్రం

వెంకటాపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రాఫిక్ కౌన్సిల్, ఫొటోగ్రఫీ అకాడమి ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన 186వ వరల్డ్ ఫొటోగ్రఫీ డే కాంటెస్ట్‌లో మోనోక్రోమ్ విభాగంలో మండలకేంద్రానికి చెందిన ఫొటోగ్రాఫర్ తడండ్ల శ్రావణ్ ఎంపికయ్యారు. ఆయన తీసిన పల్లెటూరి జీవనాన్ని చూపే ఫొటో గోల్డ్‌మెడల్ క్యాష్ అవార్డుకు ఎంపికైంది.

ఈ నెల 18న విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో జరిగే కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నుకసాని బాలాజీ, సృజనాత్మక, సాంస్కృతిక సమితి డైరెక్టర్, సీఈవో ఆర్.మల్లికార్జునరావుల చేతులమీదుగా శ్రావణ్ అవార్డును అందుకోనున్నారు. ఈ సందర్భంగా శ్రావణ్ మాట్లాడుతూ తనకు ఈ అవార్డు రావడం సంతోషంగా ఉందని అన్నారు.



పహల్గాం దాడి ఘటనపై హంటర్‌రోడ్డులోని మైనారిటీ రెసిడెన్షియల్ విద్యార్థుల నృత్యరూపక ప్రదర్శన


పరేడ్ గ్రౌండ్‌లో నృత్యం చేస్తున్న చిన్నారులు


దేశభక్తి గీతానికి జీహెచ్ఎస్ (హనుమకొండ) విద్యార్థుల నృత్యం


జనగామలోని ధర్మకంచ మినీ స్టేడియంలో పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ఉమ్మడి వరంగల్ జిల్లాలో శుక్రవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఖిలావరంగల్‌లోని ఖుష్‌మహల్ మైదానంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార, పౌరసంబంధాల శాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, హనుమకొండ పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, ములుగు తంగేడు మైదానంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మహబూబాబాద్ జిల్లాలో ప్రభుత్వ విప్ రాంచందర్ నాయక్, జనగామ జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో రాష్ట్ర గిరిజన సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ (ట్రైకార్) చైర్మన్ బెల్లయ్యనాయక్ ముఖ్య అతిథులుగా హాజరై మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. పోలీసులు చేత గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమర యోధులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. గత 20 నెలల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను ఆకట్టుకున్నాయి.


స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న మంత్రి కొండా సురేఖ


జనగామలోని ధర్మకంచ మినీ స్టేడియంలో వేదికపై అతిథులు


అధిక మార్కులు సాధించిన విద్యార్థినికి నగదు ఇస్తున్న మంత్రి



వరంగల్ వేడుకల్లో ప్రసంగిస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి


వరంగల్‌లో మంత్రి శ్రీనివాస్‌రెడ్డి నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న గౌతమ్ యాదవ్, శివకుమార్


మహబూబాబాద్‌లో నృత్యం చేస్తున్న విద్యార్థులు


హనుమకొండ పరేడ్ గ్రౌండ్ జరిగిన వేడుకల్లో మాట్లాడుతున్న మంత్రి సురేఖ


హనుమకొండ పరేడ్ గ్రౌండ్‌లో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన


మహబూబాబాద్‌లో స్వాతంత్ర్య సమరయోధులను సన్మానిస్తున్న రాంచందర్‌నాయక్, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఇన్‌చార్జి కలెక్టర్, ఎస్పీ


భూపాలపల్లిలో స్వాతంత్ర్య సమరయోధుడు కిషన్‌రావును సన్మానిస్తున్న ట్రైకార్ చెర్మన్ బెల్లయ్యనాయక్


భూపాలపల్లిలో జెండా ఆవిష్కరించి వందనం చేస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి రమేష్‌బాబు


ములుగులో స్టాళ్లను తిలకిస్తున్న మంత్రి సీతక్క


ములుగు తంగేడు మైదానంలో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

అలరించిన విద్యార్థుల నృత్యాలు


వరంగల్ వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థినులు

వరంగల్ క్రైం/హనుమకొండ కలెక్టరేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పంద్రాగస్టు 79వ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని పరేడ్‌గ్రౌండ్‌లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉగ్రమూకలు భారత పౌరులపై ఇటీవల చేసిన దాడి, తిరిగి భారత సైనికులు ఆపరేషన్ సిందూర్ పేరిట తిప్పికొట్టిన చర్యలను హనుమకొండ హంటర్‌రోడ్‌లోని మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థినులు కళ్లకుకట్టినట్లు ప్రదర్శించి వీక్షకులను ఆకట్టుకున్నారు. అలాగే 'పాడవోయి భారతీయుడా..' అనే పాటకు హనుమకొండ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు చేసిన బృంద నృత్యం అతిథులను ఆకట్టుకుంది. బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రం, మడికొండలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, భీమారంలోని పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించిన సోషల్ వెల్ఫేర్ స్కూల్ విద్యార్థులు పలు దేశభక్తి పాటలకు నృత్యాలు చేశారు. వీరిని మంత్రి సురేఖ అభినందించి ప్రశంసాపత్రాలు అందించారు.


సాంస్కృతిక ప్రదర్శన ఇచ్చిన హనుమకొండ ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులను అభినందిస్తున్న డీఈవో వాసంతి. చిత్రంలో పాఠశాల హెచ్ఎం కె.రమేశ్‌బాబు, సిబ్బంది

మంత్రి సురేఖకు పోలీసుల గౌరవ వందనం

వరంగల్ క్రైం/హనుమకొండ కలెక్టరేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): 79వ పంద్రాగస్టు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖల మంత్రి కొండా సురేఖకు పోలీస్ సాయుధ బలగాలు గౌరవ వందనం సమర్పించారు. ఏఆర్ ఏసీపీ నాగయ్య పరేడ్ కమాండర్‌గా వ్యవహరించగా 5 ప్లాటూన్‌లుగా విడిపోయి పోలీసులు నిర్వహించిన కవాతు అందరిని అబ్బురపరిచింది. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులతో పాటు ఉత్తమ ఉద్యోగులను మంత్రి సురేఖతో పాటు వరంగల్ సీపీ సన్‌ప్రీత్‌సింగ్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, డీసీపీ షేక్ సలీమా, అదనపు కలెక్టర్ వెంకటరెడ్డిలు అభినందించి ప్రశంశాపత్రాలను అందజేశారు. కాగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను అతిథులు సందర్శించి ఆయా శాఖలు చేస్తున్న పనితీరును అడిగి తెలుసుకోవడంతో పాటు కొనియాడారు.

ఖిలాలో కనులపండువగా వేడుకలు

జాతీయ జెండా ఆవిష్కరించిన మంత్రి పొంగులేటి

ఖిలావరంగల్/వరంగల్ కలెక్టరేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లా కేంద్రంలోని ఖిలావరంగల్ ఖుష్‌మహల్ మైదానంలో స్వాతంత్ర్య వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ సత్యశారదతో కలిసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. స్వాతంత్ర్య సమరయోధులకు శాలువాకప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాయపర్తి కేజీబీవీ పాఠశాల, జడ్‌ఎంఎస్ పాఠశాల, టీఆర్‌ఈఎస్ నెక్కొండ పాఠశాల, జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు దేశభక్తి ఉట్టిపడేలా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం ఉత్తమ సేవలు అందించిన అధికారులకు మంత్రి పొంగులేటి, కలెక్టర్ సత్యశారద ప్రశంసాపత్రాలను అందజేశారు.

ఆకట్టుకున్న స్టాల్స్

వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కలెక్టర్ సత్యశారదతో కలిసి సందర్శించారు. డీఆర్‌డీఏ, మెప్మా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా సంక్షేమశాఖ, సఖి వన్‌స్టాప్ సెంటర్, వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమలు, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్టాల్స్ ఏర్పాటు చేయగా మంత్రి ఒక్కో స్టాల్‌ను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. డీఎంహెచ్‌వో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో మంత్రి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్‌లో పిండి వంటలను కొనుగోలు చేశారు. కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌వో విజయలక్ష్మి, స్థానిక కార్పొరేటర్లు వేల్పుగొండ సువర్ణ సురేశ్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కూలి డబ్బులతో జెండా కొనుగోలు చేసి..

ఎగురవేసిన వృద్ధురాలు

గూడూరు, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం సీతానగరానికి చెందిన వృద్ధురాలు రాధమ్మ కూలి డబ్బులతో జాతీయ జెండాను కొనుగోలు చేసి శుక్రవారం ఇంటి వద్ద జాతీయ జెండాను ఎగురవేసింది. రాధమ్మ భర్త దీకొండ కృష్ణమూర్తి గత 30 సంవత్సరాలుగా జాతీయ జెండా ఎగురవేస్తూ దేశభక్తిని చాటుకున్నాడు. గత సంవత్సరం కృష్ణమూర్తి అనారోగ్యంతో మృతి చెందాడు. తన భర్త జ్ఞాపకాలకు గుర్తుగా రాధమ్మ జెండాను కొనుగోలు చేసి ఇంటి ముందు ఆవిష్కరించింది. ఈ కార్యక్రమానికి గ్రామ పెద్దలను ఆహ్వానించింది.


మహబూబాబాద్ జిల్లా సీతానగరంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న వృద్ధురాలు దీకొండ రాధమ్మ


కాన్సులేట్ జనరల్ నుంచి అవార్డును అందుకుంటున్న రవి కుమార్ ←

న్యూజిలాండ్‌లో ఒగ్గు డోలు మోత

లింగాలఘణపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) తెలంగాణ సాంస్కృతిక వైభోగ యశస్సు న్యూజిలాండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకుంది. జనగామ జిల్లా లింగాలఘణపురం మండలానికి చెందిన ఒగ్గు కళాకారుడు డాక్టర్ ఉస్తాద్ చౌదరిపల్లి రవికుమార్, ఒగ్గు డోలు కళాకారుడు మరికుక్కల అశోక్‌కు ఆక్లాండ్‌లో జరిగిన భారత స్వాతంత్ర్య దిన వేడుకలకు ప్రత్యేక ఆహ్వానం అందింది. పోతురాజు వేషధారణలో విన్యాసాలు అలరించాయి. రవికుమార్‌తో పాటుగా తెలంగాణ కళాకారులను న్యూజిలాండ్ కాన్సులేట్ జనరల్ డాక్టర్ మదన్ మోహన్ శెట్టి, న్యూజిలాండ్ ఇండియన్ హైకమిషనర్ నీతాభూషణ్ అవార్డులను ప్రదానం చేసి అభినందించారు.

ఎర్రకోట స్వాతంత్ర్య సంబరాల్లో నెల్లుట్ల కార్యదర్శి

ప్రత్యేక అతిథిగా పాల్గొన్న రొండ్ల శ్రీనివాస్‌రెడ్డి

లింగాలఘణపురం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలోని ఎర్రకోటలో శుక్రవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో ప్రత్యేక అతిథిగా పాల్గొనే అద్భుతమైన అవకాశం జనగామ జిల్లా నెల్లుట్ల పంచాయతీ కార్యదర్శి రొండ్ల శ్రీనివాస్ రెడ్డి దక్కించుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సమర్థవంతంగా నిర్వహిస్తూ నూటికి నూరు శాతం ఫలితాలను సాధిస్తున్న పంచాయతీలను కేంద్రం గుర్తించి భారత స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనేందుకు ప్రత్యేక అతిథులుగా ఆహ్వానం అందించారు. దీంతో జల సమృద్ధి యోజన పథకంలో గతంలో నెల్లుట్ల సర్పంచ్ చిట్ల స్వరూపారాణి భూపాల్‌రెడ్డి జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు అందుకుని రికార్డుకెక్కారు. తాజాగా కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డిని కేంద్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జలసమృద్ధి యోజన పథకంలో ఉత్తమ ఫలితాలను సాధించినందుకు సత్కరించింది.



కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ద్వారా అవార్డును అందుకుంటున్న శ్రీనివాస్‌రెడ్డి

నలుగురు ప్రొఫెసర్లతో దర్యాప్తు కమిటీ ఏర్పాటు

కేయూ క్యాంపస్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): కేయూ తెలుగు విభాగంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌పై వచ్చిన ఫిర్యాదులు, ఆరోపణలపై నలుగురు ప్రొఫెసర్లతో దర్యాప్తు కమిటీని నియమిస్తూ శుక్రవారం రిజిస్ట్రార్ రామచంద్రం ఉత్తర్వులు వెలువరించారు. 2011-13 ఏడాదిలో యూజీసీ న్యూఢిల్లీ పోస్టు డాక్టోరల్ ఫెలోషిప్‌తో పాటు కేయూ నుంచి పార్టుటైమ్, కాంట్రాక్టు అధ్యాపకులుగా పనిచేస్తూ ఏకకాలంలో డబ్బులు క్లెం చేశారని ఇటీవల రిజిస్ట్రార్‌కు ఆధారాలతో సహా ఫిర్యాదులందాయి. ఈ నేపథ్యంలో కేయూ వీసీ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి ఆమోదంతో నలుగురు ప్రొఫెసర్లతో పాటు డిప్యూటీ రిజిస్ట్రార్‌లతో విచారణ కమిటీని నియమించారు.

కష్టపడ్డది మేము..

అనుభవించేది మీరా?

మంత్రి కొండా సురేఖకు సమరయోధుడి ప్రశ్న


మంత్రి సురేఖను ప్రశ్నిస్తున్న ఫ్రీడం ఫైటర్ ప్రతాప్‌రెడ్డి

వరంగల్ క్రైం/హనుమకొండ కలెక్టరేట్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా స్వాతంత్ర్య సమర యోధులను సన్మానిస్తున్న క్రమంలో మంత్రి కొండా సురేఖకు సమరయోధుడు ప్రతాప్‌రెడ్డి ప్రశ్నలు సంధించారు. తాను సమస్య చెప్పుకోవడానికి కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్తే ఎవరూ పట్టించుకోవడం లేదని, కలెక్టర్ కూడా అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని మంత్రి ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన మంత్రి సురేఖ.. ప్రతీ సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి ఉంటుంది, కలెక్టర్ అందుబాటులో ఉంటారని చెబుతూ దరఖాస్తును స్వీకరించారు. అయితే ఇక్కడే సమస్య పరిష్కారం కావాలని ఆయన డిమాండ్ చేశారు. కష్టపడ్డది మేము.. అనుభవించేది మీరా.. అంటూ సురేఖను ప్రశ్నించారు.

ఎన్నెన్నో.. అందాలు

(5వ పేజీ తరువాయి)

మండలకేంద్రం నుంచి పది కిలోమీటర్ల దూరంలో మల్లన్నగండికి మూడు కిలోమిటర్లు ఆగాపేట గ్రామం వరకు మాత్రమే రోడ్డు బాగుం ది. ఆగాపేట నుంచి మల్లన్నగండి వరకు రోడ్డు ప్రయాణం ప్రాణ సంకటంగా మారింది. గుంతలు, కంకర తేలిన రోడ్డుతో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రకృతి అందాలను చూడలంటే సంకటమైన ప్రయాణాన్ని దాటాల్సిందేనని సందర్శకులు చెపుతున్నారు.

పాలకులు దృష్టి సారించాలి

రిజర్వాయర్‌ను పర్యాటక ప్రాంతంగా గుర్తించడంపై ప్రజాప్రతినిధు లు, అధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. రిజర్వాయర్ నిర్మించి దశాబ్దం సంత్సరాలు దాటిన దాని దిశ దశను ఎవరు పట్టించుకోవడం లేదని సందర్శకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): పీఏసీఎస్‌ల పాలకవర్గం పదవీకాలం ఆరు నెలల పాటు పొడిగించడం అభినందనీయమని పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని పీఏసీ ఎస్ కార్యాలయం ఆవరణలో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ మహబూబాబీ, స్వప్న, డైరెక్టర్లు వక్కల లక్ష్మి, చట్ల యాకయ్య, చింత ఎల్లయ్య, తోట సత్యం, తోట అంజయ్య, మారపల్లి కిషన్ రెడ్డి, వెన్నం రమ, ఉమ్లానాయక్, రఘొత్తం రెడ్డి, సీఈవో మగ్దుమ్‌అలీ పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం



లబ్ధిదారులకు చెక్కులను అందిస్తున్న నాయకులు

నర్మెట, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): ఆపదలో పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు గంగంనర్సింహారెడ్డి, మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ అన్నారు. శుక్రవారం వెల్దండకు చెందిన పరమేశ్వర్‌రెడ్డికి రూ.60వేలు, డీసీతండాకు చెందిన గుగులోతు రాధకు రూ.60వేలు, ఇప్పలగడ్డకు చెందిన బండి మోహన్‌కు రూ.20వేలు, నర్మెటకు కొన్నె తిరుపతికి రూ.7,500, కొన్నె రాములుకు రూ.22వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పరీదుల యాదయ్య, జిల్లా కార్యదర్శి భూక్య జయరాం, మహిళ మండల అధ్యక్షురాలు దేవులపల్లి భాగ్యలక్ష్మి, నర్మెట గ్రామ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్ పాల్గొన్నారు.

17వ రోజుకు చేరిన రిలే దీక్ష

జనగామ రూరల్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): గానుగుపహాడ్, చీటకోడూర్ బ్రిడ్జిలను నిర్మించాలని బ్రిడ్జిల సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్రిడ్జి నిర్మించాలని కరుణాకర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ కార్యాలయం వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం నాటికి 17వ రోజుకు చేరింది. నాయకులు చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దడిగే సందీప్, కాటిక అయిలోను, దండెబోయిన రమేశ్, సాంబరాజు, సంపత్, శానబోయిన రాజేశ్, అజయ్, సాయి పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు, లారీ ఢీ

- 22 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు
- ఆర్టీసీ డ్రైవర్, లారీ క్లీనర్ పరిస్థితి విషమం



రాయపర్తి, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల వేళ ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్టీసీ బస్సును ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ ఢీకొనడంతో బస్సు డ్రైవర్, కండక్టర్‌తో పాటు 22 మంది ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటన వరంగల్ జిల్లా రాయపర్తి మండలం మైలారం గ్రామ శివారులోని ఎస్సారెస్పీ కాల్వ బ్రిడ్జి సమీపంలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ రాజేందర్ తెలిపిన వివరాల ప్రకారం... ఖమ్మం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు 44 మంది ప్రయాణికులతో వరంగల్ నుంచి తొర్రూరు వైపునకు వెళ్తుంది. మండలంలోని మైలారం శివారు ఎస్సారెస్పీ కాల్వ బ్రిడ్జి సమీపంలోకి రాగానే, తొర్రూరు నుంచి వరంగల్ వైపు వెళ్తున్న కంటైనర్ లారీ... బస్సును ఢీకొట్టింది.

ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ గడ్డం వెంకటయ్య, లారీ డ్రైవర్ కిష్టయ్యతో పాటు బస్సులో ఉన్న ప్రయాణికులు దేవకమ్మ, అర్చన, శ్రావణి, శ్రీచేతన, ఆరాధ్య, కేతమ్మ, రాధమ్మ, యాకూబ్, వెంకటరమణ, లారీ క్లీనర్ నయీం, రత్నంలు తీవ్రంగా గాయపడగా ఎంజీఎం ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. అలాగే సుంకరి స్వామి, భీమరాజు, సుభాష్, సావిత్రి, ఎల్లయ్య, శ్రీలత, విమల, ఇంతియాజ్‌ఖాన్‌లను వర్ధన్నపేట క్లస్టర్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ గడ్డం వెంకటయ్య పరిస్థితి విషమంగా ఉండడంతో ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. లారీ డ్రైవర్ క్యాబిన్‌లో ఇరుక్కుపోవడంతో స్థానిక ఎస్ఐ రాజేందర్ సంఘటనా స్థలానికి చేరుకుని జేసీబీ సాయంతో బయటకు తీశారు. ప్రమాద స్థలానికి స్థానిక ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిలతో పాటు వెస్ట్‌జోన్ డీసీపీ రాజమహేందర్ నాయక్, ఏసీపీ నర్సయ్య, వర్ధన్నపేట ఎస్ఐ చందర్ చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. స్థానికుల సహకారంతో వాహనాలను జేసీబీతో తొలగించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.



మాన్‌సింగ్‌తండా మహనీయుల చిత్రపటాలతో విద్యార్థులు, బచ్చన్నపేట రెవెన్యూ కార్యాలయంలో జెండా వందనం, స్టేషన్ ఘన్‌పూర్‌లో జాతీయ పతాకం ఆవిష్కరిస్తున్న వెంకన్న, స్టేషన్‌ఘన్‌పూర్‌ఎంపీడీవో కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న డీపీవో స్వరూప, లింగాలఘణపురంలో జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ రవీందర్

రెపరెపలాడిన జాతీయ జెండా

జనగామ కల్చరల్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లా వ్యాప్తంగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ రిజ్వాన్ బాషా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, బీఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సౌడ రమేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే జనగామ జిల్లా కోర్టులో ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ నామని పావనికుమారి, శ్రీ అరబిందో ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ ఇ.ప్రభాకర్‌రెడ్డి, ఆర్యవైశ్య మహాసభలో జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్‌కుమార్ జెండావిష్కరణ చేశారు. సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో హెచ్‌ఎం మరియ జోసెఫ్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జిలు సి.విక్రమ్, సుచరిత, జి.శశి, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరిప్రసాద్ పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కలెక్టర్



బుగులు వేంకన్న ఆలయంలో వేడుకల్లో..



చిలుపూర్ పోలీస్‌స్టేషన్‌లో పోలీసులు

- తరిగొప్పుల(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, పోలీస్ స్టేషన్‌లో గుగులోతు శ్రీదేవి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఆలేటి దేవేందర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.
- నర్మెట(ఆంధ్రజ్యోతి) : పోలీస్‌స్టేషన్ సీఐ అబ్బయ్య, తహసీల్దార్ ముజ్తాబా, ఎంపీడీవో అరవింద్, డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి, బీఆర్ఎస్, మండల అధ్యక్షుడు చింతకింది సురేష్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు ధరావత్ రాజులు జెండాలను ఆవిష్కరించారు.
- చిలుపూర్(ఆంధ్రజ్యోతి) : బుగులు వేంకన్న ఆలయం ఎదుట ట్రస్టుబోర్డు చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల్లో తహసీల్దార్ విజయ్‌కుమార్, ఎంపీడీవో శంకర్, పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సై నవీన్‌కుమార్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు.
- బచ్చన్నపేట(ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ కార్యాలయం వద్ద రామానుజాచారి, ఎంపీడీవో కార్యాలయం వద్ద మల్లిఖార్జున్, పీఎస్‌లో ఎస్ఐ అబ్దుల్ హమీద్, ప్రభుత్వాస్పత్రిలో శ్రీనివాస్, పీఏసీఎస్ వద్ద చైర్మన్ పూర్ణచందర్, సీబీఐ వద్ద మేనజర్ గోపినాయక్, భవన నిర్మాణ సంఘం వద్ద గంధమాల కిష్టయ్య, ఐకేపీ వద్ద రవి, విజయ పాలకేంద్రం వద్ద బొమ్మెన అంజనేయులుగౌడ్ పతాకావిష్కరణ చేశారు. ఎస్సీ బాలుర వసతి గృహం వద్ద వార్డెన్ 10 గంటల తర్వాత పతాకావిష్కరణ చేయడం విమర్శలకు తావిచ్చింది.
- స్టేషన్‌ఘన్‌పూర్ టౌన్(ఆంధ్రజ్యోతి): స్టేషన్ ఘన్‌పూర్, శివునిపల్లి పట్టణాల్లో వేడుకలు నిర్వహించారు. ఘన్‌పూర్ బీఆర్ఎస్ ఆఫీసు వద్ద, బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే టి.రాజయ్య జెండా ఆవిష్కరించారు. అలాగే ఆర్డీవో డీఎస్.వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో విజయశ్రీ వారి కార్యాలయాల్లో, మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఘన్‌పూర్‌లో రాష్ట్ర రైస్ మిల్లర్ల సంఘం ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ పోచయ్య, పీహెచ్‌సీలో డిప్యూటీ డీఎంహెచ్‌వో సుధీర్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి జెండాలను ఆవిష్కరించారు.
- జఫర్‌గఢ్(ఆంధ్రజ్యోతి) : జఫర్‌గడ్‌లోని రెవెన్యూ కార్యాలయం వద్ద తహసీల్దార్ రాజేశ్‌రెడ్డి, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సుమన్, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ బానోత్ రాంచరణ్‌నాయక్, సొసైటీ కార్యాలయం వద్ద చైర్మన్ కరుణాకర్‌రావు, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో కరుణాకర్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రమోద్ కుమార్, గాంధీ సెంటర్ వద్ద మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలయ్య జెండాలను ఎగురవేశారు.
- రఘునాథపల్లి(ఆంధ్రజ్యోతి): మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ కోదండరాములు, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఫణికిషోర్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సీఐ శ్రీనివాసరెడ్డి, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ డి.నరేష్, జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.
- పాలకుర్తి(కొడకండ్ల) (ఆంధ్రజ్యోతి) : కొడకండ్లలో మండలంలో వేడుకలు జరిగాయి. తహసీల్దార్ కోలా చంద్రశేఖర్, వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ నల్ల అండాలు, సబ్‌రిజిస్టర్ కిశోర్‌కుమార్, ఎంపీడీవో నాగేశాద్రిసూరి వారి కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఎగురవేశారు.
- లింగాలఘణపురం(దేవరుప్పుల)(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని బాలయేసు పాఠశాలలో సంబరాలు అంబరాన్నంటాయి. కరస్పాండెంట్ బ్రదర్ జేసురాజ్ ఆధ్వర్యంలో ఫాదర్ దిలీప్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, ఎన్‌సీసీ విద్యార్థుల పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్, మదన్‌మోహన్, కృష్ణ, మాధవి, అనిత పాల్గొన్నారు.
- లింగాలఘణపురం(ఆంధ్రజ్యోతి): తహసీల్దార్ రవీందర్, ఎంపీడీవో రఘురామకృష్ణ, ఎస్సై శ్రవణ్ కుమార్, ఎంఈవో పడాల విష్ణుమూర్తి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అన్నపూర్ణ, మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సునీత, పశువైద్యాధికారి డాక్టర్ అనిత, ఏంపీఎం నాగేశ్వర్‌రావు, బస్వగాని శ్రీనివాస్ వారివారి కార్యాలయాల్లో జెండాను ఆవిష్కరించారు.
- లింగాలఘణపురం(దేవరుప్పుల)(ఆంధ్రజ్యోతి): దేవరుప్పుల మండలంలో తహసీల్దార్ అండాలు, ఎంపీడీవో సురేశ్ కుమార్, ఎస్సై సృజన్‌కుమార్, ఎంఈవో కళావతి, ఏవో దివ్య, కేజీబీవీ ఎస్‌వో సుకన్య వారి కార్యాలయాల్లో జెండావిష్కరించారు.
- స్టేషన్‌ఘన్‌పూర్(ఆంధ్రజ్యోతి): ఘన్‌పూర్ కోర్టులో ఇన్‌చార్జి జడ్జి శశి, మార్కెట్ కార్యాలయంలో చైర్‌పర్సన్ లావణ్య శిరీష్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఆవరణలో మండల స్పెషల్ ఆఫీసర్ డీపీవో స్వరూప జెండా ఆవిష్కరించారు.
- పాలకుర్తి(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి జాతీయ జెండాను ఎగురేశారు. తహసీల్దార్ నాగేశ్వరాచారి, ఎంపీడీవో రవీందర్, సీఐ జానకీరాంరెడ్డి, వైద్యాధికారి పరమేశ్వరీ వారివారి కార్యాలయాల్లో జెండావిష్కరణ చేశారు. దేవస్థానంలో మోహన్‌బాబు, కాంగ్రెస్ కార్యాలయంలో కుమారస్వామి, బీఆర్ఎస్ కార్యాలయంలో నవీన్, బీజేపీ కార్యాలయంలో మారం రవికుమార్ జాతీయ పతాకాలను ఎగురవేశారు.



దేవరుప్పుల బాలయేసు పాఠశాలలో విద్యార్థుల విన్యాసాలు, సెయింట్ పాల్స్ హైస్కూల్‌లో హెచ్‌ఎం మరియ జోసెఫ్ జెండా వందనం, ఏకశిల హైస్కూల్‌లో పాల్గొన విద్యార్థులు, ఆగాపే గుడ్‌షెపర్డ్స్ హైస్కూల్‌లో మాట్లాడుతున్న కరస్పాండెంట్ కె.ఎం.జాన్, శ్రీఅరబిందో హైస్కూల్‌లో విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

విద్యార్థులకు నగదు పారితోషికం అందజేత

చిలుపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి) : బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైన చిలుపూర్‌కు చెందిన విద్యార్థులు ఊరడి సింధు, ఎమ్డీ ఆస్రా, భూక్య హెప్సీబాలకు స్థానిక నాయకులు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, నామాల మల్లేష్, పసుల వెంకటేశ్, ఊరడి సతీష్, గుర్రాల వెంకట్‌రెడ్డి తలా రూ.3వేల చొప్పున నగదు పారితోషిక అందించారు.

● జఫర్‌గడ్(ఆంధ్రజ్యోతి): టెన్త్ వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన జఫర్‌గడ్ జడ్పీ హైస్కూల్ బాలికలు జబీన్ ఫాతిమా, సముద్రాల పూజశ్రీ, పానుగంటి శ్రేయలకు శుక్రవారం పాఠశాలలో ప్రోత్సాహక నగదు అందజేశారు. పూర్వ విద్యార్థి దివిటిపల్లికి చెందిన ఏడుదొడ్ల శ్రీధర్‌రెడ్డి తన నానమ్మ-తాతయ్యల జ్ఞాపకార్థం ప్రతిభా విద్యార్థులకు నగదుతో పాటు మెమెంటోలు, శాలువాలతో సత్కరించి అభినందించారు.

● లింగాలఘణపురం(ఆంధ్రజ్యోతి): టెన్త్‌లో ప్రతిభను చాటిన నవాబుపేట జడ్పీ హైస్కూల్ విద్యార్థులు దయ్యాల శివమణి, ఎస్‌కె సానియా, బి.విగ్నేష్, జి.ప్రసన్న, పి.హరీష్, కె.కావ్య, రేగు స్నేహలకు దాతలు బూడిద ఉపేందర్, బూడిద రాజేశ్వర్ ఉపాధ్యాయులు ఎం.శ్రీనివాసాచారి, బి.మల్లేశంలు నగదుప్రోత్సాహాలను అందజేశారు. కార్యక్రమంలో హెడ్మాస్టర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

స్కూళ్లలో కృష్ణాష్టమి వేడుకలు

చిలుపూర్, ఆగస్టు 15 (ఆంధ్రజ్యో తి): కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయా ప్రభుత్వ పాఠ శాలల్లో ముందస్తుగా వేడుకలు నిర్వ హించారు. శుక్రవారం మండలంలోని కొండాపూర్‌లో పరిధిలోని ఎర్రకుంట తండా ప్రాథమిక పాఠశాలలో హెచ్‌ఎం వాణిరాణి నేతృత్వంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించగా, చిన్నారులు చిన్నికృష్ణుడు, గోపికల వేషధారణ లు ఆకట్టుకున్నారు. చిన్నపెండ్యాల, చిలుపూర్ తదితర గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో వేడుకలు జరుపుకున్నారు.

వైభవంగా గంగపుత్రుల తెప్పోత్సవం



తెప్పోత్సవంలో పాల్గొన్న గంగపుత్రులు

లింగాలఘణపురం, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో శుక్రవారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో తెప్పోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని, ప్రజలు సుఖశాంతులతో ఉండలని కాంక్షిస్తూ గంగాదేవికి బోనాన్ని సమర్పించారు. అనంతరం గంగతెప్పను చెరువులోకి వదిలి మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గంగపుత్రులు, మత్స్యకార్మిక సంఘం అధ్యక్షుడు ఇటికాల బాలకృష్ణ, బెస్తసంఘం మండల అధ్యక్షుడు ఇటికాల కొండయ్య, లెల్లెల శ్రీశైలం, సాయిబాబా, ఇటుకాల భాస్కర్, ప్రసాద్ శంకర్, శ్రీను, లక్ష్మణ్, యాదగిరి, సంపత్, రాజు, చందు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు పురస్కారం

నర్మెట/ స్టేషన్ ఘన్‌పూర్ టౌన్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పదవ తరగతిలో జిల్లా టాపర్‌గా నిలిచిన నర్మెట మండల విద్యార్థి ఆరె సాయివంశీ, అలాగే స్టేషన్ ఘన్‌పూర్ ప్రభుత్వ మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థి ఇంటర్‌లో మెరిట్ సాధించిన హరిబాబులు రూ. 10వేలు నగదు పురస్కారం అందుకున్నారు. జనగామలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ రిజ్వాన్ బాషా చేతుల మీదుగా నగదు పురస్కారాన్ని వారు అందుకున్నారు. టాపర్లను ప్రోత్సహించడంలో భాగంగా ఈ నగదులను అందించారు.



నగదు పురస్కారాన్ని అందుకుంటున్న సాయివంశీ, హరిబాబు

బాధిత కుటుంబాలకు పరామర్శ

జఫర్‌గడ్, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో బాధిత కుటుంబాలను శుక్రవారం కాంగ్రెస్ నాయకుడు సింగపురం ఇమ్మానియేల్ పరామర్శించారు. జఫర్‌గడ్ శివారు వడ్డెగూడెంలో ఇటీవల విద్యుత్ షాక్‌కు గురై గాయపడిన విద్యుత్ కార్మికుడు తాటికాయల భాస్కర్‌ను పరామర్శించారు. మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాడరాజు నాగరాజు, మంగళంపల్లి అంజయ్య చిత్ర పటాల వద్ద నివాళులర్పించారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మౌనిక, మాజీ జడ్పీటీసీ పట్టపురి సదయ్యగౌడ్, సింగపురం నాగయ్య, రాజ్‌కుమార్, నీలం రాజయ్య పాల్గొన్నారు.



పండరి చేతన్ నితిన్ ఏసీపీ, జనగామ | కె.గోపిరామ్ ఆర్డీవో, జనగామ | మాత్రునాయక్ హౌసింగ్ పీడీ | పల్లవి, డీపీఆర్‌వో జనగామ | విక్రమ్ డీఎస్సీడబ్ల్యూవో | బి.వెంకట్‌రెడ్డి డీఎస్‌వో | హతీరామ్, సివిల్ సప్లయ్ డీఎం | వెంకట్‌రెడ్డి డీఎల్‌పీవో | రఘురామకృష్ణ ఎంపీవో, చిలుపూరు



ఖాజామొయినొద్దీన్, సీసీ (లోకల్‌బాడీ అదనపు కలెక్టర్) | వి.కృష్ణమూర్తి, సీసీ (రెవెన్యూ అదనపు కలెక్టర్) | వేణు, సీఐ స్టేషన్‌ఘన్‌పూర్ | ఎ.శ్రీనివాస్‌రెడ్డి సీఐ, జనగామ రూరల్ | వి.సృజన్‌కుమార్ ఎస్ఐ, దేవరుప్పుల | ఎం.భరత్ ఎస్ఐ, జనగామ | ఎస్.రాజన్‌బాబు ఎస్ఐ, జనగామ | సంపత్‌కుమార్ ఎంపీవో, జనగామ | లక్ష్మీనారాయణరెడ్డి డీఈ (ఆపరేషన్స్) | నరేష్, డీపీఆర్‌వో ఫొటోగ్రాఫర్

ఉత్తములకు ప్రశంసాపత్రాలు

జనగామ, ఆగస్టు 15(ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ శాఖలకు చెందిన 455 మంది ఉద్యోగులను ఎంపిక చేసి, జిల్లా కేంద్రంలోని ధర్మకంచ మినీ స్టేడియంలో జరిగిన వేడుకల్లో అందించారు. ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా, డీసీపీ రాజమహేంద్ర నాయక్ చేతుల మీదుగా ఉద్యోగులు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈసందర్భంగా వారిని పలువురు అభినందించారు.